# తెలంగాణ ప్రభుత్వం
# తెలంగాణ అల్పసంఖ్యాకుల గురుకుల విద్యాలయాల సంస్థ
(రిజిస్టర్డు No.139/2016)

---

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులైన శ్రీ కె. చంద్రశేఖర్‌రావు గారు రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ గా మార్చడానికి ఓ గొప్ప సంకల్పం మరియు ఆశయంతో ఉన్నారు. ఆ దిశలో మొట్టమొదట కే.జి. టూ పి.జి. మిషన్‌లో భాగంగా అన్ని వర్గాల, జాతుల, కులాల మధ్య జాతీయ సమైక్యతా భావాల్ని పుంపొందిస్తూ, వారి సర్వతోముఖాభివద్ధి సాధించడానికి తొలిమెట్టుగా మైనారిటీ పేద విద్యార్థినీ, విద్యార్థులకోసం 204 మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు రాష్ట్రములోని 31 జిల్లాల్లో స్థాపించబడినాయి. విద్యార్థి పై ఏడాదికి ఒక లక్ష రూపాయల విలువ చేయు విద్య, వసతి, అహారం మరియు ఆరోగ్య సౌకర్యాల కొరకు వెచ్చిస్తున్నారు. దాదాపు సంవత్సరానికి ఒక లక్ష పైచిలుకు విద్యార్థినీ, విద్యార్థులు ఇందులో చేరి లబ్ధిపొందే అవకాశముంది. భారతదేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖింపదగిన అధ్యాయాన్ని మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.

ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన పేద మైనారిటీ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కొరకు ఈ తరహా పాఠశాలలు ఎంతో దోహదపడతాయి. ఇవి పూర్తిగా చక్కటి అహ్లాదకరమైన, గృహ వాతావరణంతో, చక్కటి సుశిక్షితులైన, విజ్ఞానవంతులైన నిపుణుల పర్యవేక్షణలో నడుపబడుచున్న విద్యాలయాలు, 24×7 చక్కటి కుటుంబ వాతావరణంలో విద్య, వైజ్ఞానిక, నైతిక, ధార్మిక (దీనియాత్) విద్యాబోధన జరుపబడును.

క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, శారీరక, మానసిక ఉల్లాసాన్ని పెంపొందింపజేసి కేవలం ధార్మికంగా మాత్రమే కాకుండా శారీరక దఢత్వాన్ని పెంపొందించడం వీటి లక్ష్యం.

**ఆశయము:**

కేవలం తెలంగాణ రాష్ట్రములో అత్యంత వెనుకబాటుతనంలో ఉన్న అల్పసంఖ్యాక వర్గాలబాలబాలికలు ప్రభుత్వ, పబ్లిక్ మరియు ప్రైవేటు రంగ సంస్థలలో ఉద్యోగ ఉపాధి పొందేందుకు వీలయ్యే విధంగా వారు వృత్తిపరమైన కోర్సులలో చేరేందుకు గాను వారికి ఉచితంగా నాణ్యమైన విద్యను అందించటం మాత్రమే కాకుండా, ఇతర సామాజిక వర్గాలకు సమానంగా విద్యా రంగంలో వారికి ఉత్తమ అవకాశాలను కల్పించాలన్నది ఈ సొసైటీ యొక్క ఆశయం.

**లక్ష్యము:**

1. నేటి సమాజ అవసరానికి తగినట్లుగా శిక్షణను అందించి అన్ని పోటీ పరీక్షలలో అల్పసంఖ్యాక బాలబాలికలు పాల్గొని వాటిని ఎదుర్కొనుటకు తగినరీతిలో ఉత్తమమైన విద్యను అందించుట.
2. ఈ గురుకుల పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థిపట్ల ప్రత్యేక శ్రద్ధచూపి వారి వారి కుటుంబాలలో భారీ స్థాయిలో భౌతిక, మానసిక మరియు సామాజిక పురోగతిని సాధించుట.
3. 5 నుండి 10వ తరగతి విద్యార్థులు మరియు 11 మరియు 12 తరగతుల విద్యార్థుల ప్రత్యేక అవసరాలను దృష్టిలో పెట్టుకొని విద్యాబోధన చేయుట.
4. దీనిలోని సిబ్బందికి చక్కటి సదుపాయాలు శ్రమకు తగిన ప్రతిఫలం దక్కేలా ఎప్పటికప్పుడు సమీక్షించి తగిన విధంగా అధునీకరణ చేయు విషయమై నిర్ణయాలు తీసుకొని అవసరమైన వార్షిక ఖర్చులు భరించుట.
5. విద్యార్థి జీవితంలో విద్య, భౌతిక, పర్యావరణ విలువలు మరియు సాంస్కృతిక అవసరాలను తీర్చగలిగే

మౌళిక వసతుల నిర్మాణమునకు సహకరించుట.
ప్రతిభావంతులైనా క్రిడా విద్యార్థులలో అత్యుత్తమ క్రీడా ప్రవృత్తులను మరియు పిల్లలను సామాజికంగా మరియు శారీరక కార్యకలాపాలను నిర్వహించబడును. జట్టుకృషి మరియు క్రీడా నైపుణ్యాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వబడును. ప్రతి విద్యార్థియొక్క సంపూర్ణ అభివృద్ధికి దారితీసే నైతిక మరియు ఆధ్యాత్మిక విలువలను నేర్చుకునే పర్యావరణం కల్పించబడును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఖర్చుతో ఈ సౌకర్యాలు లభిస్తాయి.
ప్రారంభంలో పాఠశాలలు 5వ, 6వ మరియు 7వ తరగతి విద్యార్థులకు అనువుగా ఉన్నాయి, కానీ ఇప్పుడు 9వ తరగతి వరకు అప్‌గ్రేడ్ చేయబడ్డాయి మరియు రాబోయే సంవత్సరాలలో 12వ తరగతి వరకు ప్రతి పాఠశాల అప్‌గ్రేడ్ చేయబడతాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా వసతి కల్పించడం, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫారాలు, షూస్, స్పోర్ట్స్ దుస్తులు, సౌందర్య సాధనాలు, వైద్య సంరక్షణ మొదలైనవి ఉచితంగా సరఫరా చేయబడతాయి. TMREIS వెబ్‌సైట్ (tmreis.telangana.gov.in) లో 5వ తరగతి కి కొత్త (New) ప్రవేశాలు మరియు 6వ, 7వ, 8వ మరియు 9వ తరగతులలో ఖాళీల (Backlog) ప్రవేశాల కోసం తమ పేరును నమోదు చేసుకోనవలయును.

### విద్యాలయాల సంక్షిప్త సమాచారము:

*తెలంగాణలో అల్పసంఖ్యాకుల గురుకుల పాఠశాల మొత్తం సంఖ్య : 204*

| క్ర.సం. | పాఠశాల రకము | బాలురు | బాలికలు | మొత్తము |
|---|---|---|---|---|
| 1. | 5వ తరగతి నుండి 12వ తరగతి వరకు గల పాఠశాలలు | 02 | 0 | 02 |
| 2. | 5వ తరగతి నుండి 11వ తరగతి వరకు గల పాఠశాలలు | 07 | 03 | 10 |
| 3. | 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు గల పాఠశాలలు | 39 | 32 | 71 |
| 4. | 5వ తరగతి నుండి 8వ తరగతి వరకు గల పాఠశాలలు | 59 | 62 | 121 |
| | మొత్తము | 107 | 97 | 204 |

### పాఠశాలలోని సౌకర్యాలు:

విదేశ ప్రమాణాలతో కూడిన, అన్ని వసతి సౌకర్యాలను, కల్పించబడిన పాఠశాలలు మరియు తెలంగాణ అల్పసంఖ్యాకుల గురుకుల పాఠశాలలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, విద్యార్థుల సమస్యలను మరియు ప్రతి రోజు పాఠశాల నిర్వహణలో వచ్చె ఇబ్బందులను పరిష్కరిస్తూ విజయవంతంగా నడుస్తున్న TMREI సంస్థ.

1. బాలురకు మరియు బాలికలకు వేర్వేరు పాఠశాలలు
2. మల్టి మీడియా మరియు డిజిటల్ తరగతి గదుల సౌకర్యము
3. అన్ని సౌకర్యాలతో కూడిని విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలలు
4. ఇంటర్నెట్ సౌకర్యంతో కూడిన కంప్యూటర్ ప్రయోగశాలలు.
5. వివిద రకాలైన పుస్తకాలతో కూడిన ఆధునిక గ్రంథాలయాలు
6. రొబోటిక్స్ మరియు ఇంజినీరింగ్ నైపుణ్యాన్ని పెంపొందించడానికి ప్రయోగశాలలు
7. క్రీడా సామాగ్రిని కలగిన మరియు విశాలమైన క్రీడా మైదానాలు
8. సురక్షిత త్రాగు నీటి సౌకర్యం కోసం R.O. ప్లాంట్, చలికాలంలో వేడి నీల్ల సౌకర్యాన్ని విద్యార్థులకు కల్పించుట

**వసతి గృహాలు:**

ఆధునిక సౌకర్యలతో కూడిన బంకర్ మంచాలు, డైనింగ్ టేబుల్సు, చాలినన్ని శౌచాలయాలు, స్నానపు గదులు మొ॥ విద్యార్థులందరికి కల్పించుట అంతే కాకుండ ఆధునిక వంటశాల, రుచికర ఆహర పదార్థాలను విద్యార్థులందరికి కల్పించుట. ప్రతి రోజు డైటీషియన్ ప్రణాళిక ప్రకారంగా పాలు, గుడ్లు, పండ్లు, స్నాక్స్, చికెన్ / మటన్, సురక్షిత త్రాగు నీటిని విద్యాలందరికి అందజేయుట.

**అకాడమిక్స్:**

1. తరగతులు : V to XII
2. మెత్తం విద్యార్థుల సంఖ్య: 640
3. బోదనా మాద్యమము : ఆంగ్ల మాద్యమము
4. పార్యప్రణాళిక : తెలంగాణ విద్యా ప్రణాళిక
    - 21వ శాతాబ్దపు యొక్క సవాళ్లను ఎదుర్కొనడానికి పర్సనాలిటి డేవెలప్మెంట్ పై కేంద్రీకరించడం
    - వ్యక్తిగత అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ
    - తార్కిక మరియు విమర్శనాత్మక ఆలోచనా విదానాన్ని పెంపొందించుట
    - విజ్ఞాన శాస్త్రం పై ఆసక్తిని కలిగించుట
    - మంచి మానవతా విలువలను పెంపొందించుట
    - శాస్త్రీయ నిగ్రహమును ప్రోత్సహించుట
    - ఆదునిక సాంకేతిక నైపుణ్యాలను అభివద్ధి చేయుట
    - కళాత్మక భావమును పెంపోందించుట
    - తాజా సమాచారం మరియు టెక్నాలజి నైపుణ్యాలను పెంపొందించుట
    - నూతన పద్దతుల ద్వారా నేర్చు కునే విధానం నేర్పుట
    - ప్రత్యేక భోదన మరియు వ్యక్తిగతీకరించిన విద్యనందించడం
    - ఉత్తమమైన విద్యా ప్రమాణాలను మరియు బోధన అబ్యాస పర్యావరణం కల్పించడం
5. వార్షిక ప్రణాళికను అమలు పరచుట
6. బాషలు: ఈ క్రింది విధముగా మూడు బాషలను ఎంపిక చేసుకునే అవకాశం

| క్రి.సం. | బాషలు | వెచ్చికము-1 | వెచ్చికము-2 | వెచ్చికము-3 |
|---|---|---|---|---|
| 1. | ప్రధమ బాష | ఉర్దూ | తెలుగు | తెలుగు |
| 2. | ద్వితీయ బాష | తెలుగు | ఉర్దూ | హిందీ |
| 3. | తృతీయ బాష | ఆంగ్లము | ఆంగ్లము | ఆంగ్లము |

7. ఇంటర్మిడియట్‌లో గ్రూపులు: MPC, BPC, CEC and MEC మరియు EAMCET/IIT/JEE/CA-CPT-CLATs మొ॥ 5సం డిగ్రి + పీజి కోర్సులకు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందజేయుట

8. ఉపాధ్యాయులు: ఆసక్తి, అర్హత, అనుభవము కలిగిన ఉత్తమ ఉపాధ్యాయులచే భోదన

**ఆరోగ్యము:**

1. క్రమం తప్పకుండా విద్యార్థులందరికి ఆరోగ్య పరీక్షలు
2. జబ్బుపడిన విద్యార్థులకు ఉచిత వైద్య సదుపాయాలు నిర్వహించుట
3. విద్యార్థుల ఆరోగ్య పర్యవేక్షణ మరియు ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షించడానికి సాధారణ సిబ్బంది నర్సు లభ్యత

**ఆహారము:**

1. ప్రతి విద్యార్థి, విద్యార్థునులకు పౌష్టికాహారము అందించుట
2. ప్రతి రోజు ఉదయం పాలు + బూస్టు
3. సన్న బియ్యంతో సహా అన్ని పౌషిక విలువలు ఉన్న చక్కటి రుచికరమైన ఆహారం అందించుట (ఉదయం టిఫిన్, మ॥ మరియు రాత్రి పూట భోజనం)
4. సాయంత్రం పూట స్నాక్స్
5. వారానికి 4 సార్లు గుడ్లు
6. ప్రతి రోజు ఒక ఫలము
7. నెలలో 6 సార్లు మాంసాహార భోజనం
   (4 సార్లు చికెన్, 2 సార్లు మటన్)

**రక్షణ మరియు సురక్షిత వాతావరణము:**

1. బాల బాలికలకు ప్రత్యేక శ్రద్దతో మరియు సురక్షిత వాతావరణముతో కూడిన వసతి సౌకర్యం కల్పించుట TMREIS యొక్క ముఖ్య లక్ష్యము
2. 24 గంటలు CCTV ద్వారా పర్యవేక్షణ
3. 24 గంటలు సెక్యురిటి రక్షకుల పర్యవేక్షణ

**విద్యార్థులకు కల్పించే సౌకర్యాలు:** ఈ క్రింది సౌకర్యాలను విద్యార్థులందరికి ఉచితంగా కల్పించుట

1. బంకర్ మంచాలు
2. పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, స్టేషనరి వస్తువులు(పెన్నులు, పెన్సిల్స్, రికార్డు పుస్తకాలు, జామెట్రి బాక్సు) మొ॥
3. 3 జతల స్కూల్ యూనిఫామ్స్, పిటి డ్రెస్సు ట్రాక్ సూట్, స్పోర్ట్సు షూ, కాస్మొటిక్ (సబ్బులు, టూతు పేస్టు, బ్రషు  మొ॥)

**విద్యార్థులకు ఉచితంగా ఈ క్రింది సౌకర్యాలు అందించడం :**

1. బట్టలు ఉతుకుట
2. పాఠశాల ప్రాంగణాలలో హేర్ కటింగ్ చేయుటకు సౌకర్యము
3. ఆరోగ్య సేవలు

**సహ విద్య కార్యక్రమాలు:**

ఈ క్రింది పేర్కొన్న క్లబ్బుల ద్వారా సహ విద్యా కార్యక్రమాలను నిర్వహించడం

1. బాషా క్లబ్బులు (ఆంగ్లము, ఉర్దూ, తెలుగు మరియు హిందీ)
2. సామాన్య శాస్త్రం
3. గణితము
4. సాంఘీక శాస్త్రం
5. చిత్ర లేఖనము మరియు క్రాఫ్ట్
6. పర్యావరణ క్లబ్
7. కంప్యూటర్
8. గ్రందాలయము
9. రోబోటిక్ క్లబ్
10.ఆస్ట్రానమి క్లబ్
11.కరాడిపాత్-మ్యాజిక్ ఇంగ్లీషు, SLL కార్యక్రమము

**ఇతరేతర విద్యా కార్యక్రమాలు:**

విద్యార్థులలో ఉన్న అంతర్గత నైపుణ్యాన్ని వెలిక తీయుటకు ఈ క్రింది కార్యక్రమాలను నిర్వహించడం
1. అడ్వెంచర్ కార్యక్రమాలు
2. సమ్మర్ క్యాంపులు (ఆటలు), బాషాభివృద్ధి కార్యక్రమాలు(డిబేట్స్, వ్యాసరచన మొ॥)
3. విద్యాసంబంద యాత్రలు

**క్రీడలు మరియు ఆటలు:**

1. మంచి క్రీడా సౌకర్యాలను మరియు ఆట మైదానాలను విస్తరించడం
2. ప్రతి రోజు ఉదయం శారీరక సౌస్థవం శిక్షణ మరియు సాయంత్రం క్రీడలు మరియు ఆటలు నిర్వహించడం
3. జోనల్ స్థాయి మరియు రాష్ట్ర స్థాయి క్రీడలు నిర్వహించడం

ఎంపికైన విద్యార్థులకు వేర్వేరు క్రీడలు మరియు ఆటల విభాగంలో ప్రత్యేక శిక్షణ

**తల్లి దండ్రుల మరియు అధ్యాపకుల సమావేశాలు:**

తల్లిదండ్రులు మరియు పాఠశాల మధ్య మంచి అవగాహన అభివద్ధి పెంచడానికి క్రమబద్ధమైన తల్లిదండ్రుల మరియు అధ్యాపకుల సమావేశాలు నిర్వహించడం.

**ఉత్తమ పద్ధతులు:**

1. విద్యార్థుల నిరంతర సాధికారత
2. స్టూడెంట్స్, టీచర్స్ మరియు పాఠశాలల మధ్య ఆరోగ్యవంతమైన మరియు పోటీతత్వ స్పిరిట్ను ప్రోత్సహించడం
3. అకడమిక్ మరియు అడ్మినిస్ట్రేటివ్ యాక్టివిటీస్‌లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని ఉపయోగించడం
4. ప్రత్యేక భోదన మరియు వ్యక్తిగతీకరించిన విద్యా పర్యవేక్షణ
5. రౌండ్ ది క్లాక్ (24×7) మెడికల్ సర్వీసెస్
6. 24×7 cctv కెమెరాలు ద్వారా నిఘా మరియు హెడ్ ఆఫీసు TMREIS నుండి పర్యవేక్షణ
7. అమ్మాయిల సాదికారతను పెంపొందించడానికై రెగ్యులర్ లైఫ్ స్కిల్స్ మరియు పర్సనాలిటీ డెవల

ప్మెంట్ కార్యక్రమాలను నిర్వహించడం
8. అన్ని విషయాలలో బ్రిడ్జ్ కోర్సులు నిర్వహిస్తాయి
9. ఇంగ్లీష్‌లో ప్రత్యేక తరగతులను మరియు కరాడిపాత్ మ్యాజిక్ ఇంగ్లీష్ ఎస్ ఎల్ ఎల్ కార్యక్రమాలను నిర్వహించడం
10. తల్లిదండ్రుల సాధారణ జ్ఞాన మరియు వనరులను ఉపయోగించుకోవడానికి క్రమమైన తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల సమావేశాలను నిర్వహించడం
11.వేసవి శిబిరాల నిర్వహణ
12.E+క్లబ్, T+క్లబ్, W+క్లబ్ వంటి క్లబ్ కార్యక్రమాలను రోజువారిగా నిర్వహించడం
13.రోబోటిక్స్ మరియు ఇంజనీరింగ్ నైపుణ్యాలపై శిక్షణలు నిర్వహించడం ద్వారా భవిష్యత్తులో సాంకేతిక పరిజ్ఞానం కోసం యువతకు విద్యార్థులను ప్రోత్సహించడం
14. విద్యార్థులలో సైంటిఫిక్ టెంపర్‌ను పెంపొదించడానికి, ఆస్ట్రోనమీ సొసైటీ ఆఫ్ ఇండియా సహకారంతో కార్యక్రమాలను నిర్వహించడం
15. ఉర్దూను రెండవ భాషగా ప్రమోషన్ చేయడం

**2017-18 విద్యాసంవత్సరంలో మా విజయాలు.**

**I.** క్రింది నాలుగు విద్యార్థులు అనగా:
1. మాస్టర్ డి. భాస్కర్ 9వ తరగతి, టి.ఎం.ఆర్ స్కూల్ సంగారెడ్డి (బాలుర)-1
2. మాస్టర్ ఎస్‌కె. ఫిరోజ్ 8వ తరగతి, టి.ఎం.ఆర్ స్కూల్ వరంగల్ (బాలుర)-1
3. కుమారి సిద్రుతుముంతాహా 8వ తరగతి, టి.ఎం.ఆర్ స్కూల్ బోధన్ (బాలికల)-1
4. కుమారి బి. రాణి 8వ తరగతి, టి.ఎం.ఆర్ స్కూల్ గజ్వెల్ (బాలికల)-1

దక్షిణా ఫ్రికాలోని టాంజానియా పర్వతం కిలిమంజారో పర్వతారోహణలో పాల్గొని విజయవంతంగా శిఖరంను అధిరోహించి శిఖరం పై TMREIS జెండాను ఎగురవేసినారు.

**II.** 23-11-2017 నుండి 01-01-2018 వరకు నెల్లూరు జిల్లాలోని క్రిష్టపట్నం వద్ద జరిగిన యువత నేషనల్స్ మరియు ఇండియన్ ఇంటర్నేషనల్ రెగెట్టా చాంపియన్షిప్లో ఈ క్రింది విద్యార్థులు రాణించారు.
1. మాస్టర్ ఏమ్.మసిహా ఫీర్‌దౌస్ TMRS ఉప్పల్ (బాలికల) సిల్వర్ పతకం సాధించింది.
2. కుమారి సోనూ TMRS వరంగల్ (బాలికల) కాంస్య పతకాన్ని సాధించారు.
3. మాస్టర్ అఫ్ఫాన్ ముబెన్ TMRS బహదూర్పుర్ పూరా (బాలుర) కాంస్యపతకాన్ని సాధించారు.

నేషనల్ రిగట్టా కార్యక్రమంలో 4వ, 5వ, 9వ, 13వ & 18వ స్థానాల్లో కూడా మా విద్యార్థులు రాణించారు.

**III.** ప్లానెట్ సొసైటీ ఆఫ్ ఇండియా సహకారంతో ఈ క్రింది విద్యార్థులు NASA స్పేస్ ప్రోగ్రామ్ కోసం శిక్షణా కార్యక్రమంలో పాల్గొంటున్నారు మరియు వారు త్వరలోనే అమెరికాకు బయలదేరు చున్నారు.
1. మాస్టర్ సయ్యద్ ఇబ్రహీం అలీ TMRS హయత్ నగర్ (బాలుర)
2. కుమారి మహవిన్ మహ్మది TMRS గోల్కొండ (బాలికల) - 1
3. కుమారి సఫా మహీన్ TMRS ఇబ్రహీం పట్నం (బాలికల) - 1
4. మాస్టర్ ఫిరోజ్ హుస్సేన్ TMRS గజ్వెల్ (బాలుర) - 1
5. కుమారి ముస్కాన్ తబస్సుమ్ TMRS గజ్వెల్ (బాలికల) - 1
6. మాస్టర్ ఫిరోజ్ అహ్మద్ TMRS శేరిలింగంపల్లి (బాలుర) - 1

**IV.** TMREIS Ms. సయ్యదా ఫలక్ ఒక ప్రసిద్ధ అంతర్జాతీయ కరాటే ప్లేయర్ సహకారంతో TMR పాఠశాలల విద్యార్థినులకు ఆత్మరక్షణ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు, వారి ప్రయోజనాల కోసం నిర్వహించిన కార్యక్రమాలలో TMR పాఠశాలలు బార్కాస్ (బాలికల)-1, సైదాబాద్ (బాలికల)-1, ఆసిఫ్నగర్ (బాలికల)-1, ఆసిఫ్నగర్ (బాలికల)-2, గోల్కొండ (బాలికల)-1, గోల్కొండ (బాలికల)-2 కు చెందిన విద్యార్థినులు పాల్గొన్నారు.

## 2018 కి - ప్రవేశాలు

విద్యా సం॥ 2018-19 కు 5వ తరగతిలో కొత్త (New) మరియు 6,7,8 మరియు 9వ తరగతిలో గల ఖాళీలకు (Backlog) ప్రవేశాలకు గాను దరఖాస్తు స్వీకరణకు సమాచారం.

**I. ప్రవేశము కొరకు అర్హతా:**

| క్ర.సం॥ | తరగతి | పుట్టిన తేది | చదవవలసిన తరగతి | స్థానికత | తల్లిదండ్రుల / సంరక్షకుని వార్షిక ఆదాయం గ్రామిణ | పట్టణ |
|---|---|---|---|---|---|---|
| 1 | V | అభ్యర్థి 1-9-2006 ముందు గాని 31-08-2009 తరువాత గాని జన్మించి ఉండరాదు | అభ్యర్థులు సంబందిత పాత ఉమ్మడి జిల్లాలో ని ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల లో 4వ తరగతి 2017-18 విద్యా సంవత్సర ములో చదువుతూ ఉండాలి | అభ్యర్థి ఏపాత ఉమ్మడి జిల్లా నివాసి అవుతే ఆ జిల్లాలో గల అన్ని మైనారిటి గురుకుల పాఠశాలలో ప్రవేశానికి అర్హులు | 1.5 లక్షల కన్నా మించి ఉండ రాదు | 2 లక్షల కన్నా మించి ఉండ రాదు |
| 2 | VI | అభ్యర్థి 1-9-2005 ముందు గాని 31-08-2008 తరువాత గాని జన్మించి ఉండరాదు | అభ్యర్థులు సంబందిత పాత ఉమ్మడి జిల్లాలో ని ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల లో 5వ తరగతి 2017-18 విద్యా సంవత్సర ములో చదువుతూ ఉండాలి | అభ్యర్థి ఏపాత ఉమ్మడి జిల్లా నివాసి అవుతే ఆ జిల్లాలో గల అన్ని మైనారిటి గురుకుల పాఠశాలలో ప్రవేశానికి అర్హులు | 1.5 లక్షల కన్నా మించి ఉండ రాదు | 2 లక్షల కన్నా మించి ఉండ రాదు |
| 3 | VII | అభ్యర్థి 1-9-2004 ముందు గాని 31-08-2007 తరువాత గాని జన్మించి ఉండరాదు | అభ్యర్థులు సంబందిత పాత ఉమ్మడి జిల్లాలో ని ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల లో 6వ తరగతి 2017-18 విద్యా సంవత్సర ములో చదువుతూ ఉండాలి | అభ్యర్థి ఏపాత ఉమ్మడి జిల్లా నివాసి అవుతే ఆ జిల్లాలో గల అన్ని మైనారిటి గురుకుల పాఠశాలలో ప్రవేశానికి అర్హులు | 1.5 లక్షల కన్నా మించి ఉండ రాదు | 2 లక్షల కన్నా మించి ఉండ రాదు |
| 4 | VIII | అభ్యర్థి 1-9-2003 ముందు గాని 31-08-2006 తరువాత గాని జన్మించి ఉండరాదు | అభ్యర్థులు సంబందిత పాత ఉమ్మడి జిల్లాలో ని ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల లో 7వ తరగతి 2017-18 విద్యా సంవత్సర ములో చదువుతూ ఉండాలి | అభ్యర్థి ఏపాత ఉమ్మడి జిల్లా నివాసి అవుతే ఆ జిల్లాలో గల అన్ని మైనారిటి గురుకుల పాఠశాలలో ప్రవేశానికి అర్హులు | 1.5 లక్షల కన్నా మించి ఉండ రాదు | 2 లక్షల కన్నా మించి ఉండ రాదు |
| 5 | IX | అభ్యర్థి 1-9-2002 ముందు గాని 31-08-2005 తరువాత గాని జన్మించి ఉండరాదు | అభ్యర్థులు సంబందిత పాత ఉమ్మడి జిల్లాలో ని ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల లో 8వ తరగతి 2017-18 విద్యా సంవత్సర ములో చదువుతూ ఉండాలి | అభ్యర్థి ఏపాత ఉమ్మడి జిల్లా నివాసి అవుతే ఆ జిల్లాలో గల అన్ని మైనారిటి గురుకుల పాఠశాలలో ప్రవేశానికి అర్హులు | 1.5 లక్షల కన్నా మించి ఉండ రాదు | 2 లక్షల కన్నా మించి ఉండ రాదు |

**నోటు:** వికలాంగులకు మరియు సైనికోద్యోగుల పిల్లలకు ఆదాయ పరిమితి నిబంధన వర్తించదు.

## II. దరఖాస్తు ఫారం సమర్పించుటకు మరియు అభ్యర్థుల ఎంపిక తేది వివరములు

| క్ర.సం|| | వివరములు | తరగతి | తేది |
|---|---|---|---|
| 1 | ఆన్ లైన్‌లో దరఖాస్తు (ఉచితంగా) సమర్పించడానికి తుది గడువు | 5, 6, 7, 8 మరియు 9వ తరగతి | 19-03-2018 నుండి 20-04-2018 వరకు స్వీకరించబడును |
| 2 | అభ్యర్థుల ఎంపిక తేది | 5, 6, 7, 8 మరియు 9వ తరగతి | 28-04-2018 (శనివారం) |
| 3 | దృవీకరణ పత్రాల పరిశీలన టి.సి / రికార్డు షీట్ తప్ప | 5, 6, 7, 8, మరియు 9వ తరగతి | 30-04-2018 నుండి 03-05-2018 వరకు |
| | టి.సి / రికార్డు షీట్ సమర్పించవలసిన గడువు తేది | 5, 6, 7, 8, మరియు 9వ తరగతి | 03-05-2018 నుండి 05-05-2018 వరకు |
| 4 | తరగతుల ప్రారంభ తేది | 01-06-2018 | |

## III. రిజర్వేషన్ల వివరాలు

**టి ఎం ఆర్ పాఠశాలల్లో రిజర్వేషన్ల నిబంధన**

ప్రతి తరగతిలో 80/40 సీట్ల మంజూరు కోసం కేటాయించిన సీట్ల వివరణ

| కమ్యూనిటీ | సీట్లు శాతం జనాభా ఆధారంగా | 80 సీట్ల మంజూరు కోసం కేటాయించిన సీట్ల సంఖ్య | అనాథులు/వికలాంగులు/సైనిక, మాజీ సైనిక ఉద్యోగ, సైనిక వితంతువుల పిల్లలకు 3 శాతం కేటాయించిన సీట్లు | 40 సీట్ల కోసం కేటాయించిన సీట్ల సంఖ్య | అనాథులు/వికలాంగులు/సైనిక, మాజీ సైనిక ఉద్యోగ, సైనిక వితంతువుల పిల్లలకు 3 శాతం కేటాయించిన సీట్లు |
|---|---|---|---|---|---|
| **మైనారిటిస్** | | | | | |
| ముస్లింలు | 64% | 51 | 2 | 26 | 1 |
| క్రైస్తవులు | 7% | 5 | 0 | 2 | 0 |
| జైనులు | 1% | 1 | 0 | 1 | 0 |
| పార్సీలు | 1% | 1 | 0 | 0 | 0 |
| బౌద్ధులు | 1% | 1 | 0 | 0 | 0 |
| సిక్కులు | 1% | 1 | 0 | 1 | 0 |
| సబ్ మొత్తం | **75%** | **60** | **2** | **30** | **1** |
| **నాన్ మైనారిటీస్** | | | | | |
| ఎస్.సి | 6% | 5 | 0 | 2 | 0 |
| ఎస్.టి | 4% | 3 | 0 | 2 | 0 |
| బి.సి | 12% | 10 | 0 | 5 | 0 |
| ఓ.సి | 3% | 2 | 0 | 1 | 0 |
| సబ్ మొత్తం | 25% | 20 | 0 | 10 | 0 |
| **సంపూర్ణ మొత్తము** | **100%** | **80** | **2** | **40** | **1** |

వికలాంగులకు, అనాథులకు మరియు సైనిక ఉద్యోగ పిల్లలకు సంబంధించిన రిజర్వేషన్లు ఆయా కులానికి / కమ్యూనిటికి చెందిన రిజర్వేషన్ కోటాలోనె ఉంటుంది. ఈ ప్రత్యేక కెటాగిరికి సంబంధించిన సీట్లలో ఖాలీలు మిగిలినచో అట్టి ఖాలీలను అదే కూలానికి / కమ్యూనిటికి చెందిన అభ్యర్థులను లక్కి డీప్ ద్వారా ప్రవేశము కొరకు ఎంపిక చేయబడును.

IV. అభ్యర్థులను లక్కీ డిప్ మరియు TMREIS రిజర్వేషన్ విధానం ఆధారంగా మాత్రమే ఎంపికచేయబడును.

## V. సమర్పించ వలసిన ధృవీకరణ పత్రములు:

1. దరఖాస్తు చేయు సమయంలో అభ్యర్థి ఈ క్రింద తేలిపిన వాటిని పొంది ఉండాలి.

అ) అభ్యర్థి యొక్క పాస్‌పోర్టు సైజ్ పోటో.
ఆ) ఆధార్ కార్డు
ఇ) పుట్టిన తేదీ (ప్రస్తుతం చదువుచున్న పాఠశాలలో నమోదుఅయిన)
ఈ) ప్రస్తుతం చదువుచున్న తరగతి మరియు పాఠశాల పేరు
ఉ) తల్లిదండ్రుల వార్షిక ఆదాయం.
ఊ) తల్లి దండ్రుల మొబైల్ నం.
ఋ) కమ్యూనిటి / కుల వివరాలు
ౠ) చిరునామా

2. లక్కి డిప్ ద్వారా ఎంపిక అయిన అభ్యర్థి ప్రవేశ సమయములో ఈ క్రింద తెలుపబడిన ధృవీకరణ పత్రాలను సమర్పించాలి.

అ) పుట్టిన తేది
ఆ) 2017-18వ విద్యా సంవత్సర స్టడీ సర్టిఫికేటు
ఇ) ఆధార్ కార్డు (అభ్యర్థి మరియు తల్లి దండ్రుల)
ఈ) తల్లి దండ్రుల వార్షిక ఆదాయ ధృవీకరణ పత్రము (వికలాంగులకు మరియు సైనికోద్యోగుల పిల్లలకు ఆదాయ పరిమితి నిబంధన వర్తించదు)
ఉ) యస్.సి,యస్.టి,బి.సి లకు చెందిన వారు కుల ధృవీకరణ పత్రము
ఊ) కన్వర్టేడ్ క్రిష్టియన్స్ - సంబందిత తహసిల్దారు నుండి ధృవీకరణ పత్రం
ఋ) వికలాంగులు - సంబందిత ఆరోగ్య అధికారి నుండి ధృవీకరణ పత్రం
ౠ) రికార్డు షీటు / ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేటు
ఎ) సైనికోద్యుగుల పిల్లలు - సంబందిత అధికారి నుండి ధృవీకరణ పత్రం
ఏ) అభ్యర్థి (2) మరియు తల్లి దండ్రుల(1) పాసుపోర్టు సైజ్ ఫోటోలు.

## VI. దరఖాస్తు చేయు విదానం:

1. దరఖాస్తు చేయడానికి ముందు tmreis.telangana.gov.in లాగిన్ అయి పూర్తి వివరములతో కూడిన సమాచార పత్రమును చదువ వలెను.
2. అర్హులయిన అభ్యర్థులు ఏదేని ఇంటర్‌నెట్ సెంటర్ లేదా ఏదేనిTMR పాఠశాల నుండి గాని ఆన్ లైన్ tmreis.telangana.gov.in ద్వారా ధరఖాస్తును సమర్పించు కొనవచ్చును వలెను.

దరఖాస్తు ఆన్‌లైన్ ద్వారా సమర్పించిన తర్వాత, ఎలాంటి మార్పులు చేయడానికి వీలుకాదు.

3. దరఖాస్తు చేయడానికి ఎలాంటి రుసుము లేదు.

**VII. దరఖాస్తు నింపుటలో అభ్యర్థులకు కొన్ని ముఖ్య సూచనలు:**

1. దరఖాస్తు ఆన్‌లైనలో పంపడానికి ముందుగా నమునా దరఖాస్తును నింపుకోవాలి.
2. పాస్ పోర్ట్‌సైజు ఫోటోను సిద్ధంగా వుంచుకోవాలి.
3. దరఖాస్తును నింపునపుడు అభ్యర్థి వివరాలను జాగ్రత్తగా నమోదు చేయ వలెను.
4. ఒకసారి దరఖాస్తు ఆన్‌లైనలో అప్‌లోడ్ చేసిన తరువాత ఎలాంటి మార్పులకు తావులేదు కావున దరఖాస్తు అప్‌లోడ్ చేయుటకు ముందే సరిచూచుకోవాలి
5. ఫోన్ నెంబర్లు ఖచ్చితంగా తల్లిదండ్రులదే ఇవ్వవలయును.
6. దరఖాస్తు చేసినంత మాత్రాన ప్రవేశమునకు అర్హు లుకారు.
7. దరఖాస్తును ఆన్‌లైన్ ద్వారా సమర్పించుటకు చివరి తేది 20-04-2018
8. అభ్యర్థి ఏ పాత ఉమ్మడి జిల్లాలో నివాసి అవుతే ఆ పాత ఉమ్మడి జిల్లాలోని ఏదేని మూడు తెలంగాణ మైనారిటీ పాఠశాలలను (బాలురు బాలుర పాఠశాలలు బాలికలు బాలికల పాఠశాలలు) ఎంపిక చేసుకొని ప్రానాన్యత క్రమంలో నమోదు చేయాలి. పాఠశాలలను ఎంపిక చేసుకునే ముందు పాఠశాలల వివరాల పట్టిక (Annexure) - II ను చూడవలయును.
9. దరఖాస్తును అప్‌లోడు చేసిన తరువాత అభ్యర్థి దరఖాస్తును ప్రింట ఆవుట్ తీసుకొని జాగ్రత్త పరుచుకోవాలి.

**VIII. పాఠశాలలో ప్రవేశానికి ఎంపిక విదానము :**

1. దరఖాస్తు చేసినంత మాత్రాన అభ్యర్థులు ప్రవేశానికి అర్హు లు కారు.
2. అభ్యర్థులను లక్కీ డిప్ మరియు TMREIS రిజర్వేషన్ విధానం ఆధారంగా మాత్రమే ఎంపిక చేయబడును.
3. అభ్యర్థి ఏ పాత ఉమ్మడి జిల్లా నివాసి అవుతే ఆ జిల్లాలో నిమొదటి ప్రాదాన్యతనిచ్చిన TMR పాఠశాలలో ప్రవేశానికి ఎంపిక విదానం ద్వార ఎంపిక చేయబడును.
4. అభ్యర్థుల ప్రవేశానికి ఎంపిక TMR సంబంధిత పాఠశాలలో 28-4-2018న లక్కీ డీప్ మరియు రిజర్వేషన్ విధ్యా ఆధారంగా జరుగును.
5. అభ్యర్థులు ఏ TMR పాఠశాలను మేదటి ప్రధాన్యతగా ఇచ్చినారో ఆఫాఠశాలలో ప్రవేశానికి ఎంపిక జరుగును.
6. ఎంపిక, తరగతి మరియు కమ్యూనిటి వారిగా జరుగును.
7. మొదటి ప్రాధాన్యత ఇచ్చిన అభ్యర్థుల పేర్ల జాబితా తరగతి మరియు కమ్యూనిటి వారిగా పాఠశాల నోటిసు బోర్డులో ప్రదర్శన చేయబడును.
8. ఒకవేళ దరఖాస్తు చేసుకొనిన మొత్తం అభ్యర్థుల సంఖ్య ఆ తరగతిలోని కమ్యూనిటికి కేటాయించిన సీట్ల కంటే తక్కువగాని, సమానముగా ఉంటే దరఖాస్తు చేసుకొనిన అభ్యర్థులందరిని లక్కీ డీప్ లేకుండానే ఎంపిక చేయబడును
9. ఒక వేళ దరఖాస్తు చేసుకొనిన మొత్తం అభ్యర్థుల సంఖ్య ఆ తరగతిలో కమ్యునిటికి కేటాయించిన సీట్ల కంటే ఎక్కువగా ఉంటే, అభ్యర్థులను లక్కీ డీప్ ద్వారా ఎంపిక చేయబడును.
10. లక్కీ డీప్ తీయడానికి టోకెన్ నంబర్లును ఉపయోగించెదరు. అభ్యర్థి యొక్క జాబితాలోని క్రమ సంఖ్య మరియు టోకెన్ నెంబరు ఒకటే.

11. ఒకవేళ స్పెషల్ కేటగిరి(వికలాంగులు, అనాదులు, సైనిక ఉద్యోగుల పిల్లలు) అభ్యర్థుల పేర్లు నమోదు అవుతే వారి ఎంపిక మొదటగా జరుగును. ఈ ప్రత్యేక కెటాగిరికి సంబందించిన సీట్లలో ఖాలీలు మిగిలినచో అట్టి ఖాలీలను అదే కూలానికి / కమ్యూనిటికి చెందిన అభ్యర్థులను లక్కి డీప్ ద్వారా ప్రవేశము కొరకు ఎంపిక చేయబడును.

12. వికళాంగుల కేటగిరీలో నమోదు చేసినవారు వారు కనీసం 40 శాతం వికాళాంగులై ఉండాలి.

IX. తరగతులు 01-06-2018 నుండి ప్రారంభమగును.

TMREIS కార్యదర్శికి

ఏ అభ్యర్థి ప్రవేశాన్నైనా ఎప్పుడైనా రద్దు చేయడానికి TMREIS కార్యదర్శికి సర్వాధికారాలు కలవు.